## అధ్యాయము 37

# కనాను దేశములో యోసేపు

ఆదికాండములోని చివరి ప్రధాన విభాగమైన, 37 నుండి 50 అధ్యాయాలలో యోసేపును గూర్చిన కథ చెప్పబడినది. కథ అంతటిలో, యోసేపు ఐగుప్తుకు వెళ్లినప్పుడు, పోతీఫరుకు సేవ చేసినప్పుడు, చెరశాలలో పడవేయబడినప్పుడు, మరియు తరువాత ఫరోకు-తరువాత అధికారి అయినప్పుడు దేవుని యొక్క కాపుదలను చూచెను. యాకోబు మరియు అతని కుటుంబము ఐగుప్తులో నివసించుటకు నడిపించబడినది, అక్కడ ఆ కుటుంబము పెద్ద ఇశ్రాయేలు జనముగా పెరిగినది. చివరికి వాగ్దాన భూమిలో నివసించవలెనని మరియు పితరులైన అబ్రాహాముకు, ఇస్సాకుకు, యాకోబుకు చేసిన వాగ్దానము నెరవేర్చుకొనుటకు దేవుడు వారిని రక్షించెను.

### యోసేపు యొక్క యౌవ్వన కాలపు కలలు (37:1–11)

**[1]యాకోబు తన తండ్రి పరదేశవాసిగ ఉండిన కనాను దేశములో నివసించెను.
[2]యాకోబు వంశావళి యిది. యోసేపు పదునేడేండ్లవాడై తన సహోదరులతో కూడ
మందను మేపుచుండెను. అతడు చిన్నవాడై తన తండ్రి భార్యలైన బిల్హా కుమారుల
యొద్దను జిల్పా కుమారుల యొద్దను ఉండెను. అప్పుడు యోసేపు వారి
చెడుతనమును గూర్చిన సమాచారము వారి తండ్రియొద్దకు తెచ్చుచుండువాడు.
[3]మరియు యోసేపు ఇశ్రాయేలు వృద్ధాప్యమందు పుట్టిన కుమారుడు గనుక తన
కుమారులందరికంటె ఎక్కువగా అతని ప్రేమించి అతనికొరకు విచిత్రమైన
నిలువుటంగీ కుట్టించెను. [4]అతని సహోదరులు తమ తండ్రి అతనిని తమ
అందరికంటె ఎక్కువగా ప్రేమించుట చూచినప్పుడు వారు అతని మీద పగపట్టి,
అతనిని క్షేమ సమాచారమైనను అడుగలేక పోయిరి. [5]యోసేపు ఒక కల కని తన
సహోదరులతో అది తెలియచెప్పగా వారు అతనిమీద మరి పగపట్టిరి. [6]అతడు
వారిని చూచి—నేను కనిన యీ కలను మీరు దయచేసి వినుడి. [7]అదేమనగా
మనము చేనిలో పనలు కట్టుచుంటిమి; నా పన లేచి నిలుచుండగా మీ పనలు నా
పనను చుట్టుకొని నా పనకు సాష్టాంగపడెనని చెప్పెను. [8]అందుకతని
సహోదరులు—నీవు నిశ్చయముగా మమ్ము నేలెదెవా? మామీద నీవు అధికారి**

**వగుదువా అని అతనితో చెప్పి, అతని కలలనుబట్టియు అతని మాటలనుబట్టియు అతనిమీద మరింత పగపట్టిరి. [9]అతడింకొక కల కని తన సహోదరులకు తెలియచేసి—ఇదిగో నేను మరియొక కలకంటిని; అందులో సూర్యచంద్రులును పదకొండు నక్షత్రములును నాకు సాష్టాంగ పడెనని చెప్పెను. [10]అతడు తన తండ్రితోను తన సహోదరులతోను అది తెలియచెప్పినప్పుడు అతని తండ్రి అతనితో నీవు కనిన యీ కల యేమిటి? నేను నీ తల్లియు నీ సహోదరులును నిశ్చయముగా వచ్చి నీకు సాష్టాంగ పడుదుమా అని అతని గద్దించెను. [11]అతని సహోదరులు అతనియందు అసూయపడిరి. అయితే అతని తండ్రి ఆ మాట జ్ఞాపకముంచుకొనెను.**

**వచనము 1.** యోసేపు యొక్క కథ ప్రారంభించక ముందు, **యాకోబు తన తండ్రి పరదేశవాసిగా ఉండిన కనాను దేశములో నివసించెను** అని చెప్తూ రచయిత వేదికను ఏర్పాటు చేసెను. "నివసించుటకు" హెబ్రీ క్రియ (יָשַׁב, *yashab*) "స్థిరపడుట" అని అర్థము (NRSV చూడండి); "పరదేశవాసికి" (גּוּר, *gur*) లేదా "విదేశీయునిగా నివసించుటకు" విరుద్ధముగా ఇది నిలుస్తుంది (NRSV చూడండి). ఇస్సాకు ఇద్దరు కుమారులచే తీసుకొనబడిన వ్యత్యాస తీర్మానములను వాక్యము నొక్కి వక్కాణిస్తుంది. దేవుడు తన ప్రజలను ఎక్కడైతే ఉండాలని కోరెనో అక్కడ, యాకోబు కనానులో స్థిరపడెను (12:1, 5; 13:14, 15; 15:7, 18; 17:8; 24:7; 26:2–4; 28:4, 13–15; 31:3, 13; 35:12). ఏశావు తన భార్యలతో, సంతతితో, దాసులతో, మరియు తన ఆస్తి అంతటితో కనాను విడిచెను. వారు శాశ్వతముగా "శేయీరు మన్యములో," అనగా ఎదోములో స్థిరపడిరి (36:6–8).

ఆదికాండము యొక్క చివరి భాగము (అధ్యా. 37—50) కనాను దేశమునకు సూచనలతో కప్పబడియున్నది. ఈ భాగము ప్రారంభములో, యాకోబు కనానులో స్థిరపడెను (37:1). దాని చివరకు సమీపములో, మూలపురుషుడు మరణించిన తరువాత, తన శరీరము ఐగుప్తు నుండి కనానుకు తెచ్చి అక్కడ పాతిపెట్టిరి (50:12, 13). తరువాత, యోసేపు మరణించిన తరువాత, ఆ దేశములోనుండి వాగ్దాన దేశములోనికి దేవుడు వారిని తీసుకొని వచ్చునని ఆయన నొక్కి వక్కాణించెను, మరియు అతడు అక్కడ పాతిపెట్టబడవలెనని పట్టుబట్టెను (50:24–26).

**వచనము 2.** ఈ పుస్తకము యొక్క చివరి భాగముగా యాకోబు వంశావళిని [תּוֹלְדוֹת, *toledoth*] గూర్చి వ్రాయబడెను. ఇది ఆదికాండము యొక్క పదవ మరియు చివరి *toledoth* భాగమై ఉన్నది (2:4; 5:1; 6:9; 10:1; 11:10, 27; 25:12, 19; 36:1; 37:2). ఈ పదము కొన్నిసార్లు వంశావళిని తెలియజేస్తూ, ఒక వ్యక్తి యొక్క పితరులను గూర్చియు, అతని వారసులను గూర్చియు తెలుపును. ఈ తరువాతి భాగమంతా ఈ కథ అంతటికీ మూలమైన యోసేపునకు తండ్రియైన "యాకోబు"ను గూర్చి తెలుపును. యాకోబును గూర్చిన ప్రస్తావన యుదా

మరియు తామారును గూర్చియు (38వ అధ్యాయము), అంతేకాక యుదా, రూబేను, షిమ్యోను, బెన్యామీను మరియు యాకోబు యొక్క మిగిలిన కుమారులను గూర్చి ప్రస్తావించెను. 46 నుండి 49 అధ్యాయముల వరకు యాకోబు యొక్క చర్యలు వ్రాయబడెను. ఆదికాండములో మిగిలిన భాగము కన్నా యోసేపును గూర్చి, ఒక ప్రియుడైన కుమారుని స్థానం నుండి, ఒక నమ్మకమైన దాసునిగాను, ఒక మాదిరియైన ఖైదీగాను, చివరిగా ఐగుప్తు దేశమునకే రాజ్య ఉన్నత అధికారి[1] అనగా ఐగుప్తునకు (రెండవ దేశాధినేత) మారిన విధానమును తెలియజేయును (41:37-45).

ఈ భాగము యొక్క ప్రారంభము, యోసేపు తన తల్లియైన రాహేలునకు హారానులో పుట్టి **పదిహేడు** సంవత్సరములు గడచిన తరువాతి సంగతులను తెలియజేయును (30:22-24). కనానులో అతడు చిన్న వానిగా ఉండగానే తన సహోదరులతో (లేయా యొక్క ఆరుగురు కుమారులతో) మందలు మేపుచుండెను. అతని నలుగురు అన్నలు అనగా బిల్హా యొక్కయు మరియు జిల్పా యొక్కయు కుమారులు (తన తండ్రి యొక్క ఉపపత్నులు) కుడా తనతోనే ఉన్నారు. ఏదో ఒక కారణమును బట్టి, **యోసేపు వారిని గూర్చిన చెడ్డ సమాచారము తన తండ్రికి తెలియజేసెను.** ఆ “చెడ్డ సమాచారము” నిజమో కాదో మనకు తెలియదు. “సమాచారము” (דִּבָּה, *dibbah*) అను మాటకు “కథ” లేక “గుసగుస” (యిర్మీయా 20:10) మరియు “కొండెము” అని (కీర్తనలు 31:13; సామె. 10:18) అర్థమునిచ్చు పదము ఉపయోగించిరి. అంతేకాక, ఇక్కడ సంఖ్యా 14:37 లో వ్రాయబడినట్లు ఆ పదము యొక్క స్వభావమును తెలిపే “చెడ్డ” లేక “అశుభము” (רַע, *ra‘*) అను పదము వాడబడెను.[2] యోసేపు తన సహోదరులను గూర్చిన తప్పుడు సమాచారము చెప్పియుండవచ్చు. కానీ, ఇక్కడ ఉపయోగింపబడిన పదజాలమును బట్టి, యోసేపు తన సహోదరుల యొక చెడ్డ ప్రవర్తన గూర్చి తన తండ్రికి నిజమే చెప్పెను (సామె. 25:10; యెహెజ్కేలు 36:3).[3] యోసేపు యొక్క పని తన సహోదరులపై నిఘా వేసి కనిపెట్టి వారిని గూర్చి తండ్రికి సమాచారిగా ఉండుటయా? కాదు. యోసేపు యొక్క అన్నలు షెకెము ప్రజలకు చేసినదానిని బట్టి (34:18-31), యాకోబు వారిని ఎందుకు నమ్మలేదో తెలుసుకొనవచ్చు. యోసేపు తమను గూర్చిన “చెడ్డ సమాచారము” తండ్రి యొద్దకు తెచ్చినపుడు అతని యెడల వారి ద్వేషము అధికమాయెను.

**వచనము 3.** యాకోబు యోసేపుపై చూపిన ప్రత్యేకమైన ప్రేమ కూడా వారి ద్వేషమునకు కారణమాయెను. రచయిత **ఇశ్రాయేలు మిగిలిన కుమారుల కన్నా యోసేపును ఎక్కువగా ప్రేమించెను** అనే విషయమును గుర్తించెను. అంతేకాక అతడు యాకోబునకు ప్రియమైన భార్యయైన రాహేలు యొక్క కుమారుడును, తన వృద్ధాప్యమందు పుట్టిన కుమారుడు. ఈ మాట చాలా వింతగా ఉంటుంది ఎందుకనగా హారానులో యోసేపు యొక్క పుట్టుకకు (30:22-24), కనానులో బెన్యామీను యొక్క పుట్టుకకు మధ్య చాలా కాలము గడిచెను (35:16-18).

వాస్తవముగా అతని తరువాత పుట్టిన బెన్యామీను యాకోబు యొక్క కడు వృద్ధాప్యమందు పుట్టినవాడు, కానీ అతని పుట్టుక రాహేలు యొక్క మరణానికి కారణమాయెను, కనుక యాకోబు అతనిని బట్టి బాధాకరమైన జ్ఞాపకాలకు గురియాయెను.

యాకోబు యోసేపుపై తనకున్న ప్రత్యేకమైన ప్రేమకు గుర్తుగా ఒక విచిత్రమైన నిలువుటంగీని కుట్టించెను (כְּתֹנֶת פַּסִּים, *k^ethoneth passim*), ఇది అతనికి ఒక గౌరవమును, తన సహోదరుల నుండి ఒక ప్రత్యేకతను అతనికి ఇచ్చెను. ఆ బహుమానము యొక్క సరియైన రూపము భిన్నాభిప్రాయములు కలది ఎందుకనగా హెబ్రీ భాషలో దాని అర్థము స్పష్టముగా లేదు. అనేకమంది పండితులు, పురాతాన పెద్దలు ఈ వస్త్రమును గూర్చి భిన్నాభిప్రాయములు కలుగుయుండిరి. NASB మరియు NJPSVలు క్రీ.పూ. 250 నందు తర్జుమా చేయబడిన LXX పై ఆధారపడి, ఈ వస్త్రమును గూర్చి, ఇది అనేక రంగులు కలిగిన వస్త్రమనియు, తరువాతి కాలములో ఇటువంటి వస్త్రములు రాజైన దావీదు కుమార్తెలు వీటిని ధరించిరనియు తెలిపెను (2 సమూ. 13:18, 19). NIV దీనిని ఒక "విలువైన అలంకారములు గల వస్త్రము"గా చెప్పగా, NRSV ఇది ఒక "పొడవైన అంచులు గల వస్త్రము"గా తెలిపెను (NEB చూడుము). ఈ భాషాంతరాలు ఆ వస్త్రము యొక్క రంగులను గూర్చి ఏమి చెప్పలేదు. యోసేపు కలిగియున్న ఆ వస్త్రము ఎంలాంటి రంగుదైననూ,[4] అది సాధారణ పనివారు ధరించుకొనుటకు కాక అది ఉన్నత వర్గానికి చెందిన వారు ధరించుకొనుటకు తయారుచేయబడినది. ఇది తన సహోదరుల కంటే తన తండ్రికి అతడు ఇష్టుడని చూపినందున, వారు అతనిపై పగ పట్టిరి.

**వచనము 4.** యాకోబు తనకు తన సహోదరుడైన ఏశావుకు మధ్య తీవ్రమైన అభిమానములను చూపించిన కుటుంబములో పెరిగెను. అటువంటి విధానములు ఎంత ఘోరమైనవో యాకోబు జ్ఞాపకము చేసుకొనవలసినది కానీ తాను పెరిగిన కుటుంబము కంటే ఇంకా భిన్నాభిప్రాయములు గల కుటుంబముగా తన ఇంటిని మలచెను. తన ప్రముఖమైన భార్యలైన రాహేలు, లేయాయు యాకోబు యొక్క ప్రేమను పొందుటలో ఏంటో ద్వేషమును, అసూయను కలిగియుండిరి. ఈ పతనమునకు నడిపే విధానములు వారి పిల్లలకు, తన ఉపపత్నుల పిల్లలకును వ్యాపించెను. యోసేపు యొక్క **సహోదరులు తమ కంటే ఎక్కువగా తమ తండ్రి అతనిని ప్రేమించుట చూచినపుడు**, అతనిపై వారికి మరింత కోపము వచ్చెను. వారి ద్వేషము యోసేపుపై నిందాపూర్వకమైన మాటలు ద్వారా ప్రదర్శించిరి. ఇది యాకోబు ఇంటిని కల్లోలానికి గురి చేసింది; ఇందును బట్టి వారు యోసేపుతో **స్నేహపుర్వకముగా మాట్లాడక పోయిరి.** "స్నేహపుర్వకముగా" అను మాట שָׁלוֹם (*shalom*), అనగా "సమాధానముగా" అను పదము నుండి వచ్చెను.

**వచనము 5. యోసేపు కల కనుట** ఈ కథలో ఒక గొప్ప మలుపునకు కారణమాయెను. ఆదికాండములో అంతవరకూ దేవుడు కలలను దైవిక

సంభాషణకును మరియు అంచనాకును ఉపయోగించెను కానీ మొట్టమొదటిగా బైబిల్లో ఈ కలలో దేవుడు తనను తాను కనపరచుకొనలేదు (20:3-7; 28:12-15; 31:11-13, 24తో పోల్చుము).

యోసేపు తనకు వచ్చిన కళను తన **సహోదరులకు** తెలిపెను. ఇక్కడ అతడు ఏ ఆలోచనతో అట్లు చేసెనో మనకు తెలియజేయబడలేదు. యాకోబు యొక్క ప్రియమైన కుమారునిగా యోసేపు అహంకారముతో కూడిన వైఖరి ఎదుర్కొనెను. అతడు సరళమైన ఉత్సాహముతో మాట్లాడి ఉండవచ్చు. తన కలను అతడు వారికి వివరించినప్పుడు వారు అతనిని **మరి ఎక్కువగా ద్వేషించిరి.** "ఎక్కువగా" అను ఈ మాట హెబ్రీ పదమైన יָסַף (*yasap*), అనగా "జోడించి" అని అర్థమునిచ్చును.

**వచనము 6.** యోసేపు తన **కలను వినమని** వారి శ్రద్ధను తన వైపునకు త్రిప్పుకొనెను. ప్రాచీన దినాలలో కలలు భవిష్యత్తుకు సూచనగా భావించుటను బట్టి, వారు దానిపై బహు శ్రద్ధ నిలిపిరి.

**వచనము 7.** యోసేపు తన సహోదరులతో, **మనము చేనిలో పనలు చుట్టుచుంటిమి, నా పన లేచినిలుచుండగా మీ పనలు నా పనను చుట్టుకొని నా పనకు సాష్టాంగపడెనని** చెప్పెను. తన సహోదరులపై తన ఆధిపత్యమును ఈ కలను వారితో చెప్పుటను బట్టి, యోసేపు తన పతనమును తానే తెచ్చుకొనినట్లు ఆయెను. దేవుడు అనేక సంవత్సరముల తరువాత, ఐగుప్తులో తన సహోదరులు తన ఎదుట సాష్టాంగపడే ఒక సమయము ముందే నిర్ణయించెను (42:6; 43:26, 28; 44:14; 50:18). ఆ సమయమందు యోసేపుగాని, అతని సహోదరులుగాని ఆ కల యొక్క ప్రాముఖ్యతను గుర్తించలేదు.

**వచనము 8.** ఆ **సహోదరులు** యోసేపు తమపై తననుతాను హెచ్చించుకొనుటను చూచి, అతనిని మందలించిరి. **నీవు నిశ్చయముగా మమ్ము నేలేదవా?, మా మీద నీవు అధికారి వగుదువా** అని అడిగిరి. **అతని కలను బట్టి వారు అతని మీద మరి పగపట్టిరి** (37:5 చూడుము) అని వ్రాయబడెను.

**వచనము 9.** యోసేపు **మరొక కల** కనెను. ఈ కథ యొక్క లక్షణమేమనగా, కల రెట్టింపబడుట (40, 41 అధ్యాయములు చూడుము). తరువాత తన జీవితములో దీని భావమును తెలుసుకొనెను. అదేమనగా: "ఈ కల రెట్టింపబడుటకు కారణము . . . ఈ కార్యము దేవుని వలన నిర్ణయింపబడియున్నది, ఇది దేవుడు శీఘ్రముగా జరిగించును" (41:32).

యోసేపు తనకు వచ్చిన కలను తనతో ఉంచుకొనక, తన **సహోదరులకు పోల్చుటను** బట్టి గొప్ప కష్టమును ఎదుర్కొనెను. అతడు **సూర్య చంద్రులును పదకొండు నక్షత్రములును నాకు సాష్టాంగ పడెనని** చెప్పెను. సహజంగా, ఈ ఖగోళ వస్తువులు యోసేపు యొక్క కుటుంబాన్ని చూపిస్తున్నవి. "సూర్యుడు," "చంద్రుడు" అతని తల్లితండ్రులకును, "పదకొండు నక్షత్రాలు" తన సహోదరులకును (బెన్యామీనుతో కలిపి) సూచనగా ఉన్నాయి.

**వచనము 10.** యోసేపు ఆ కలను రెండవసారి, **తన తండ్రికి, తన**

**సహోదరులకు సంబంధించిన** భావముతో చెప్పెను. యాకోబు కూడా ఈ మాటలను బట్టి విసుగు చెందెను. అతడు యోసేపుతో, **నీవు కనిన ఈ కల ఏమిటి? నన్ను నీ తల్లియు నీ సహోదరులును నిశ్చయముగా వచ్చి నీకు సాష్టాంగ పడుదుమా** అని అతనిని గద్దించెను. రాహేలు అప్పటికే మరణించినందున (35:19), యోసేపు యొక్క "తల్లి"ని గూర్చి చెప్పబడిన మాట అయోమయంగా ఉంది. రాహేలు యొక్క దాసీయైన బిల్హా, ఆ సమయములో యోసేపునకు (మరియు బెన్యామీనుకు) తల్లి స్థానములో చూడబడి ఉండవచ్చు. యాకోబు యొక్క ముఖ్యమైన భార్యయైన లేయా కూడా ఇక్కడ ఈ పాత్ర కలిగి ఉండవచ్చు.

**వచనము 11.** అందరు అనుకొనే రీతిగా, అతని సహోదరులు అతనియందు అసూయపడి అతనిపై పగపట్టిరి. **అతని తండ్రి ఆ మాట జ్ఞాపకముంచుకొని**, తన కుటుంబ భవిష్యత్తును గూర్చి ఆ కల భావమును ఆలోచించెను (లూకా 2:19, 51 చూడుము).

## యోసేపు తన సహోదరులను వెదకుట (37:12-17)

**[12]అతని సహోదరులు షెకెములో తమ తండ్రి మందను మేపుటకు వెళ్లిరి. [13]అప్పుడు ఇశ్రాయేలు యోసేపును చూచి–నీ సహోదరులు షెకెములో మంద మేపుచున్నారు. నిన్ను వారియొద్దకు పంపెదను రమ్మన్నప్పుడు అతడు–మంచిదని అతనితో చెప్పెను. [14]అప్పుడతడు నీవు వెళ్లి నీ సహోదరుల క్షేమమును మంద క్షేమమును తెలుసుకొని నాకు వర్తమానము తెమ్మని అతనితో చెప్పి హెబ్రోను లోయలోనుండి అతని పంపెను. అతడు షెకెమునకు వచ్చెను. [15]అతడు పొలములో ఇటు అటు తిరుగుచుండగా ఒక మనుష్యుడు అతనిని చూచి–నీవేమి వెదకుచున్నావని అతని అడిగెను. [16]అందుకతడు నేను నా సహోదరులను వెదుకుచున్నాను, వారు ఎక్కడ మందను మేపుచున్నారో అది దయచేసి నాకు తెలుపుమని అడిగెను. [17]అందుకు ఆ మనుష్యుడు–ఇక్కడ నుండి వారు సాగి వెళ్లిరి. వారు–దోతానుకు వెళ్లుదము రండని చెప్పుకొనుట వింటినని చెప్పెను. అప్పుడు యోసేపు తన సహోదరుల కోసము వెళ్లి దోతానులో వారిని కనుగొనెను.**

**వచనములు 12, 13.** ఈ భాగము **షెకెములో తమ తండ్రి మందలను మేపుటకు వెళ్లిన తన సహోదరుల యొద్దకు యోసేపును ఇశ్రాయేలు** పంపుటతో ప్రారంభమాయెను. ఈ సంఘటన బైబిలు విద్యార్థులకు తెలిసిన విషయమైనను, దీని ద్వారా అనేక ప్రశ్నలు తలెత్తును. (1) యోసేపుపై పగపట్టి, అతనితో సరిగా మాట్లాడని అతని సహోదరుల యొద్దకు యోసేపును వారు "అతని ద్వేషించుచున్నారని" తెలిసినను యాకోబు ఎందుకు పంపెను (37:4)? (2) ఆ సహోదరులు ఎందువలన తమ మందలను మేపుటకు హెబ్రోను నుండి షెకెముకు (యాభై మైళ్లు) ప్రయాణము చేసిరి? (3) సహోదరులు షెకెమువారిని సంహరించి

కొద్ది దినములు అయినప్పటికీ, యాకోబు కుమారులు ముఖ్యముగా యోసేపు ఒంటరిగా ఆ స్థలమునకు అపాయకరము కాదా?

ఈ ప్రశ్నలకు పూర్తి వివరణ లేదు కానీ, ఈ క్రింద వివరణ కొంత సహాయము చేయును. (1) యాకోబు తన కుమారులు యోసేపుపై అంత పగను కలిగి, అతనికి హాని చేతురని గ్రహించి ఉండక పోయి ఉండవచ్చు. (2) శీతాకాలపు వర్షాల తరువాత, గొర్రెల కాపరులు తాము కాపురమున్న గ్రామముల యొద్ద ఉన్న సమృద్ధియైన పచ్చికను బట్టి అచ్చటనే ఉందురు. కానీ అది అయిపోయిన తరువాత మందలు పెంచబడిన ఆ పొలములలో ఉన్న గడ్డిని తినును. వేసవికాలములో, కాపరులు తమ మందలను కొండప్రాంతములకు అచ్చట బాగా పచ్చిక సమృద్ధిగా దొరుకుటచేత అచ్చటికి తోలుకొని పోవుదురు.[5] కనానుకు దక్షిణమున ఉన్న హెబ్రోను, ఎండీ- ఎండని ప్రదేశముగా (ఏడాదికి పది నుండి ఇరవై అంగుళాల ఎత్తు వర్షపాతము) ఉండెను. యాకోబు హారాను నుండి వచ్చినపుడు షెకెములో కొనిన పొలము వైపునకు తన కుమారులను మందల కొరకు మేతను వెతుకుతూ ఉత్తర దిశగా పంపెను (33:18, 19). షెకెము నందు ఉన్న పచ్చిక తమ సరిపోవకపోవుట వల్ల వారు ఉత్తర దిశగా దోతాను వైపు పద్నాలుగు మైళ్లు వెళ్లిరి (37:17). (3) షెకెము నందు జరిగిన నరమేదమును బట్టి తన కుమారులను దానికి కారకులుగా అక్కడ ఉన్న వారెవ్వరూ గుర్తించకూడదని భావించెను.

యోసేపు తన సహోదరుల యొద్దకు **నేను వెళ్లెదను** (24:58 చూడుము) అనే మాట ద్వారా తన సముఖతను తెలిపెను. మరి కొన్ని సంధర్భాలలో, NASB హెబ్రీ పదమైన (הִנֵּנִי, *hinneni*)ను "చిత్తము ప్రభువా " (22:1, 7, 11; 27:1, 18; 31:11; 46:2) అని తర్జుమా చేసెను. ఆ యవ్వనుడు తన సహోదరులు తనను ఎంతగా ద్వేషించుచున్నారో, తనకు ఎటువంటి హాని తలపెట్టబోతున్నారో అర్థం చేసుకొని యుండకపోవచ్చు. అతడు ఈ విషయములు తెలుసుకొని యుంటే ఖచ్చితముగా అంత ఆత్రుతగా ఈ ప్రయాణమునకు వెళ్లి ఉండడు.

**వచనము 14.** యాకోబు యోసేపును పంపినప్పుడు, అతనితో, **నీవు వెళ్లి నీ సహోదరుల క్షేమమును మంద క్షేమమును తెలుసుకొని నాకు వర్తమానము తెమ్మని** చెప్పెను. ఎటువంటి కీడును యోచించకుండా యాకోబు యోసేపును ఒంటరిగా పంపగా, అతడు **హెబ్రోను నుండి షెకెముకు వచ్చెను.** ఎందుకు ఆ యవనస్తుడు ఒంటరిగా పంపబడెనో వివరించుట కష్టము. వాటి మధ్య దూరము గొప్పది కాకపోయినను, యెష్షయి దావీదును బెత్లహేము నుండి ఏలా మైదానమునకు యుద్ధములో ఉన్న తన సహోదరుల చూచి వారికి ఆహారము ఇచ్చుటకు పంపెను (1 సమూ. 17:17, 18).

**వచనములు 15-17.** యోసేపు తన ఇంటి నుండి ఇంచుమించు యాభై మైళ్లు దూరలో ఉండగా, ఒక అపరిచిత **మనుష్యుడు అతడు ఏదో వెదుకుట చూచెను** (37:15a). అతడు తన సహోదరులను కనుగొనలేదు కనుక ఎంతో ఆవేదనలో

ఉండెను. “వెదుకుట” (תָּעָה, *tha'ah*), ఒక తప్పిపోయిన గొర్రెను చూపిస్తున్నది (కీర్త. 119:176; యెషయా 53:6). ఈ సందర్భములో యోసేపు తన ప్రేమగల తండ్రి నుండి తనను ద్వేషించే సహోదరుల చేతికి అప్పగింపబడుటను చూపిస్తుంది. తన సొంత సహోదరుల కన్నా ఈ అపరిచితమైన వ్యక్తి వద్దే అతడు సురక్షితముగా ఉన్నట్లు కనబడును.

**ఆ మనుష్యుడు** యోసేపును, **నీవేమి వెదుకుచున్నావని** అడిగెను (37:15b). అందుకతడు, **నా సహోదరులను వెదుకుచున్నాను; వారు ఎక్కడ మందను మేపుచున్నారో దయచేసి నాకు తెలుపుమని అడిగెను** (37:16). అందుకా మనుష్యుడు ఇక్కడ నుండి వారు సాగి వెళ్లిరి, వారు **దోతానుకు వెళ్లుదమని** చెప్పుకొనిరి అనెను (37:17a). ఆ మనుష్యుడు వారి ప్రణాళికను వినుట ఈ కథలో ఒక సహాయకరమైన సన్నివేశము. ఆసక్తికరంగా, యుదా సంప్రదాయము, ఈ “మనుష్యుని” ఒక దేవదూతగా గుర్తిస్తుంది.[6] ఇది సాధ్యమేగాని నమ్మశక్యము కానిది. దీనికి ముందు అబ్రాహాము, లోతు మరియు యాకోబులు దేవదూతలను మనుష్యుల పోలికలో చూసిరి (18:1-19:26; 32:24-32).

ఇది వినిన తరువాత, యోసేపు పద్నాలుగు మైళ్లు ఉత్తర దిశగా ప్రయాణించి తన సహోదరులను **దోతాను వద్ద కనుగొనెను** (37:17b). ఈ పట్టణము చాలా సారవంతమైన పచ్చికను కలిగియుండి, యాకోబు యొక్క మందకు అనువుగా ఉండెను. టెల్ దోతాను ఇరవై ఐదు ఎకరాల విస్తీర్ణం కలగినదిగా ఇరవై వ శతాబ్దపు త్రవ్వకాలలో బయటపడెను.[7]

## తన సహోదరులచే యోసేపు మోసగించబడుట (37:18-28)

**[18]అతడు దగ్గరకు రాకమునుపు వారు దూరమునుండి అతని చూచి అతని చంపుటకు దురాలోచన చేసిరి. [19]వారు –ఇదిగో ఈ కలలు కనువాడు వచ్చుచున్నాడు; [20]వీని చంపి యిక్కడనున్న ఒక గుంటలో పారవేసి, దుష్టమృగము వీని తినివేసెనని చెప్పుదము, అప్పుడు వీని కలలేమగునో చూతము రండని ఒకనితో ఒకడు మాటలాడుకొనిరి. [21]రూబేను ఆ మాట విని– మనము వానిని చంపరాదని చెప్పి వారి చేతులలో పడకుండ అతనిని విడిపించెను. [22]ఎట్లనగా రూబేను అతని తండ్రికి అతని నప్పగించుటకై వారి చేతులలో పడకుండ అతని విడిపింప దలచి–రక్తము చిందింపకుడి; అతనికి హాని ఏమియు చేయక అడవిలోనున్న ఈ గుంటలో అతని పడద్రోయుడని వారితో చెప్పెను. [23]యోసేపు తన సహోదరులయొద్దకు వచ్చినప్పుడు వారు యోసేపు అంగీని అతడు తొడుగుకొని యుండిన ఆ విచిత్రమైన నిలువుటంగీని తీసివేసి, [24]అతని పట్టుకొని ఆ గుంటలో పడద్రోసిరి. ఆ గుంట వట్టిది అందులో నీళ్లులేవు. [25]వారు భోజనముచేయ కూర్చుండి, కన్నులెత్తి చూడగా ఐగుప్తునకు తీసికొని పోవుటకు గుగ్గిలము మస్తకియ బోళమును మోయుచున్న ఒంటెలతో ఇష్మాయేలీయులైన మార్గస్థులు**

**గిలాదునుండి వచ్చుచుండిరి. 26అప్పుడు యూదా మనము మన సహోదరుని
చంపి వాని మరణమును దాచి పెట్టినందువలన ఏమి ప్రయోజనము? 27ఈ
ఇష్మాయేలీయులకు వానిని అమ్మివేయుదుము రండి; వాడు మన సహోదరుడు
మన రక్తసంబంధిగదా? వానికి హాని యేమియు చేయరాదని తన సహోదరులతో
చెప్పెను. అందుకతని సహోదరులు సమ్మతించిరి. 28మిద్యానీయులైన వర్తకులు ఆ
మీదుగా వెళ్లుచుండగా, వారు ఆ గుంటలోనుండి యోసేపును పైకి తీసి ఆ
ఇష్మాయేలీయులకు ఇరువది తులముల వెండికి అతనిని అమ్మివేసిరి. వారు
యోసేపును ఐగుప్తునకు తీసికొనిపోయిరి.**

**వచనము 18.** ఈ సందర్భములో తన సహోదరులు **దూరము నుండి** అతనిని **చూచి, అతడింకా వారి యొద్దకు రాకముందే** అతనిని గుర్తించిరి. అతడు ధరించిన ఆ విచిత్రమైన వస్త్రమును బట్టి వారతనిని గుర్తించి ఉండవచ్చు. వారు అతనిని **చంపుటకు ఆలోచన చేయుచుండిరి.**

**వచనములు 19, 20.** తమ తమ్మునిపై వారు అతనిని చంపవలెనన్నంతగా ద్వేషము కలిగియుండిరి. వారు గొప్ప దిక్కారముతో, ఒకనితో ఒకడు, **ఈ కలలు కనువాడు వచ్చుచున్నాడు; వీని చంపి ఇక్కడున్న ఒక గుంటలో పారవేతుమని** చెప్పుకొనిరి. హెబ్రీ వాక్యము בַּעַל הַחֲלֹמוֹת (*ba'al hach$^{a}$lomoth*) అనగా "కలల గురువు" అనగా "కలలు కనే నిపుణుడు"[8] అని అర్థమునిచ్చును. ఆ సహోదరులు ఈ మాటను వ్యంగ్యోక్తిగా పలికి ఉండవచ్చు. ఆ దినాలలో కలలు భవిష్యత్తును గూర్చిన సంగతులుగా భావించేవారు కనుక అతని కల నేరవేరకూడదని వారు అతనిపై పగ పట్టిరి. ఇక్కడ వ్రాయబడిన గుంటలు, అవి నీటిని నిలవుంచుటకు వాడే పీపాలు లేక తమ మందల కొరకు వర్షపు నీటిని పట్టి నిల్వ ఉంచుటకు చేతితో తీసినవై ఉండవచ్చు. ఈ గుంటలో ఒక లోతైన గుంట యోసేపు యొక్క మృతదేహమును పూడ్చుటకు సరిపోవునని వారు తలంచిరి. వారు ఇంటికి వచ్చి ఎదో **ఒక అడవి మృగము అతని చీల్చి ఉండవచ్చునని** చెప్పదలచిరి. దీనితో **అతని కలలు ఏమగునో చుతుమని** అనుకొనిరి.

**వచనములు 21, 22. రూబేను వారి** ప్రణాళికను **విని వారి చేతిలోనుండి అతనిని రక్షించెను.** జ్యేష్ఠునిగా (29:32) అధికారముతో అతడు **మనము వానిని చంపరాదని, రక్తము చిందింపకుడి** అని చెప్పెను. అతడు వారికి మరొక ఉపాయముగా **అతనిని ఈ పచ్చిక మైదానమందు** [మేతమేయు భూమి[9]] **ఉన్న గుంటలో పడవేయుడి, కానీ అతని మీద చేతులు వేయవద్దని** (42:22 చూడుము) చెప్పెను. యోసేపును రక్షించుటలో రూబేనుకు ఉన్న ఉద్దేశము మనకు ఇక్కడ కనబడదు. పెద్ద కుమారునిగా, యోసేపునకు ఏమైనా జరిగితే అతడు ప్రత్యేకముగా దానికి బాధ్యత వహించవలసినవాడని అతనికి ఖచ్చితముగా తెలుసు. అతడు తన తండ్రి ఉపపత్నియైన బిల్హాతో శయనించుట వలన (35:22) తన తండ్రి ఎదుట తన స్థానమును కోల్పోయెను. కనుక, తన సహోదరులకు

మరొక ఉపాయము చెప్పుట ద్వారా, తన తండ్రితో పోగొట్టుకొనిన ఆ బంధమును మరలా సరిచేసుకొనుటకు ప్రయత్నించి ఉండవచ్చు.

అతడు "ఈ గుంట" అని అన్నప్పుడు, అది ఒక సీసా ఆకారములో పైన ఒక చిన్న ద్వారము కలిగినది చేతితో త్రవ్వబడినదై ఉండవచ్చు. అటువంటి గుంటలు నీటిని నిల్వ ఉంచుటకు రాళ్లతో నింపబడి, ప్రమాదవశాత్తు అందులో పడినవారు మరి ఎటు తప్పించుకొనలేక, కేవలము పై నుండి ఎవరైనా పంపే త్రాడు ద్వారా మాత్రమే పైకి రాగలిగేటట్లు ఉండును.[10] యోసేపు ఒకవేళ ఆ గుంటలో (తమది కాని ఒక పశ్చిక మైదానములో) పడద్రోయబడితే, బ్రతికే అవకాశములు కలవు. రూబేను యోసేపు విషయములో కలుగజేసుకొని, **వారి చేతులనుండి రక్షించి, తిరిగి తమ తండ్రి వద్దకు అతనిని చేర్చగోరెను.** అతడు ఆ గుంట వద్దకు తిరిగివచ్చి, యోసేపును బయటకు తీసి, హెబ్రోనుకు తిరిగి తీసుకొని వెళ్లగోరెను.

**వచనములు 23, 24.** యోసేపు తన సహోదరుల యొద్దకు వచ్చిన తరువాత, వారు ఆలోచించుకొనిన రీతిగా అతనితో కఠినంగా ప్రవర్తించిరి: ఒక యువరాజును వస్త్రహీనునిగా చేసినట్లు, సింహాసనము నుండి పడద్రోసినట్లు, వారు అతని **పస్త్రములు తీసివేసి ఆ ఎండిన గుంటలో** పడద్రోసిరి. ఆ **గుంటలో నీళ్లు లేవు** అనే మాటను బట్టి, ఈ సంఘటన కనాను కరువుతో ఉన్నప్పుడు లేక వర్షాకాలము ప్రారంభము కాకముందు, వేసవికాలము చివరిలో జరిగియుండాలి.

**వచనము 25.** యోసేపు యొక్క విచిత్ర వస్త్రమును తొలగించి ఆ ఎండిన గుంటలో పడద్రోసి, అతడు ఆహారము మరియు నీళ్లు దొరకక బాధపడునని అనుకొంటూ **భోజనమునకు కుర్చునిరి.** యోసేపు తనతో తెచ్చుకొనిన ఆహారమును వారు తిని ఉండవచ్చు (1 సమూ. 17:17, 18). ఆ సమయమంతా, దయ చూపమని ఆ గుంతలో నుండి అతడు పెట్టిన కేకలు వారు వినలేదు (42:21 చూడుము).

వారు భోజనము చేస్తూ, కన్నులెత్తి చూడగా, **ఐగుప్తునకు తీసుకుపోవుటకు గుగ్గిలము మస్తికియు బోళమును మోయుచున్న ఒంటెలతో ఇష్మాయేలీయులైన మార్గస్థులు గిలాదు** నుండి వచ్చుచుండిరి. ప్రాచీన కాలములో ఇక్కడ పేర్కొనబడిన గుగ్గిలము మరియు మస్తికి చాల ప్రధానమైనవేగాని చాలా తక్కువగా దొరికేవి. ఇవి కొన్ని అరేబియా నుండి యాత్రికులు తీసుకురాగా, మరికొన్ని తూర్పు నుండి చిన్న చెట్లు, పొదలు మరియు గిలాదు మొక్కల, యొర్దాను నదికి తూర్పు నుండి వచ్చేవి (43:11; యెహె. 27:17). ఈ సుగంధ ద్రవ్యాలు కొన్ని సువాసనల కొరకు వాడగా, మరికొన్ని మందుల తయారీలో వాడేవారు.[11]

ఈ వర్తక మార్గాలు గిలాదు నుండి కనాను ద్వారా దోతాను దగ్గర ఉన్న తీర ప్రాంతము మీదుగా కలవు; అది అలా మధ్యదరా సముద్రము నుండి ఐగుప్తునకు వెళ్లును.[12] ఈ నివాసానికి అనువైన వాహనము "మిద్యానీయులు"గా పిలువబడే "ఇష్మాయేలీయుల" ద్వారా తయారు చేయబడెను (37:27, 28, 36; 39:1).

దీనికి అనేక వివరణలు ఇవ్వబడెను. (1) "ఇష్మాయేలీయులు" అను పేరు సామాన్య సంచార సుగంధ వ్యాపారులకు ఉపయోగించగా, "మిద్యానీయులు" అనేది వారి జాతి ఆరంభమును సూచించే మాటగా తెలుస్తున్నది.[13] (2) "ఇష్మాయేలీయులు" అనేది కొన్ని తెగల సముదాయానికి పేరై ఉండవచ్చునియు, వాటిలో మిద్యానీయులు ఒక తెగయై ఉండునని అనునది.[14] (3) ఈ రెండు పదాలు మారుతూ వాడబడెను; ఎందుకనగా ఇష్మాయేలు వారసులు (అబ్రాహాము మరియు హాగారు నుండి పుట్టినవాడు; 16:3, 4, 15) మిద్యానీయులను (అబ్రాహాము మరియు కెతూరాకు పుట్టినవారు; 25:1, 2) వివాహము చేసుకొనిరి.

మూడవ విషయము సరియైనదిగా కనబడును; ఎందుకనగా న్యాయాధిపతుల గ్రంథములో 8:24 నందు కొందరు మిద్యానీయులు "ఇష్మాయేలీయులు" కనుక వారు బంగారు ఆభరణములు కలిగి ఉండిరని వ్రాయబడెను. అందువలన రచయిత "ఇష్మాయేలీయులు" మరియు "మిద్యానీయులు" అనే రెండు మాటలు, వారు ఒకే జనాంగమును సూచించుటను బట్టి ఉపయోగించెను.[15]

**వచనము 26.** 37:21, 22లో రూబేను యోసేపును గోతిలో పడవేయాలనే ప్రణాళిక తన సోదరులు అతనిని చంపకుండా తప్పించుటకు ఒక విధమైన ఆలోచన. అప్పుడతను బహుశా తన గొర్రెలను తనిఖీ చేయడానికి విడచి వెళ్లెను. ఒక పెద్ద కుమారునిగా, జంతువుల పట్ల అదే విధంగా యోసేపు పట్ల కూడా అతడు బాధ్యత కలిగియున్నాడు. రూబేను అక్కడ లేనప్పుడు, **యూదా** కూడా తన తమ్ముని చంపాలనే మనస్సును మార్చుకున్నాడు; కానీ అతని ఉద్దేశాలు రూబేను వంటి తెలివైనవి కావు.

యూదా మొదట నిరపరాధ **రక్తమును** చిందించుటను బట్టి బాధ్యత కలిగియున్ననూ తరువాత దానిని **కప్పుటకు** ప్రయత్నించెను. చిందిన రక్తము నేలలోనుండి దానిని కప్పిన వారికి ప్రతీకారముగా మొరపెట్టునని ఆయన వినియుండవచ్చు (4:10, 11). హేబెలును కయీను చంపిన విషయం ఆయనకు తెలియనప్పటికీ కూడా, యోసేపును చంపకుండా భయపెట్టే అలాటి కథను గూర్చి ఆయన వినియుండవచ్చు.

వ్యర్థ ప్రయాస హత్యకు యూదా యొక్క రెండవ అభ్యంతరము, మరియు అది ఆర్థిక లాభం కూడా కావచ్చు. **మన సహోదరుని చంపినందువలన ఏమి ప్రయోజనము?** అని అతను అనెను. "ప్రయోజనము"నకు హెబ్రీ పదము (בֶּצַע, *betsa'*) దురాశతో కూడిన, నిజాయితీలేని మరియు హింసతో సంబంధం కలిగిన లాభమును ఎక్కువగా సూచిస్తుంది.[16]

**వచనము 27.** యోసేపును చంపుటకు బదులు, **ఈ ఇష్మాయేలీయులకు వానిని అమ్మివేయుదము రండి, వాడు మన సహోదరుడు మన రక్త సంబంధిగదా! వానికి హాని యేమియు చేయరాదని** యూదా సూచించెను. యోసేపును

చంపుటకంటే అపహరించి బానిసగా అమ్మివేయుట మంచిదని యూదా చివరగా చెప్పిన మాటలో ఉన్నటువంటి ఆ వ్యంగ్యమును సోదరులు నిర్లక్ష్యం చేసిరి.[17] యోసేపు వారి "రక్త సంబంధి" గనుక రెండవ ప్రణాళిక వారి మనస్సుకు సులభంగా మరియు తక్కువ తీవ్రంగా ఉన్నందున అతను దానిని అమలుపరచెను. మృదువుగా మరియు ప్రణాళికబద్ధంగా, వారు తమ సోదరుని తక్షణ మరణము నుండి రక్షించమని అతడు సిఫారసు చేసెను మరియు వారు అతనిని జీవన్మరణ బానిసత్వంలోకి అమ్మి లాభం పొందుకున్నారు. **అతని సోదరులు సమ్మతించిరి**- అనగా, వారు అతని ప్రణాళికకు సమ్మతించారు.

**వచనము 28. కొందరు మిద్యానీయులైన వర్తకులు ఆ మీదుగా వెళ్లుచుండగా,** యోసేపు అన్నలు **ఆ గుంటలోనుండి** [అతనిని]**పైకి తీసి, ఆ ఇష్మాయేలీయులకు ఇరువది తులముల వెండికి అతనిని అమ్మివేసిరి.** బానిస వాణిజ్యం పశ్చిమ ఆసియాలో సాధారణ ఆచారం (యెహేజ్కేలు 27:13; యోవేలు 3:4-8; ఆమోసు 1:6, 9). యోసేపు యొక్క అమ్మకానికి, ధర్మశాస్త్ర ప్రకారంగా ఈ కాలానికి మరియు తరువాత కాలానికి పురుష బానిసలు తీసుకునే సాధారణ వెండిని సోదరులు కూడా తీసుకున్నారు (లేవీయకాండము 27:5).[18]

తనను బానిసగా అమ్మవద్దని తన సోదరులతో యోసేపు ప్రాధేయపడిన విధానము మరియు ఆయన యొక్క కన్నీరు కేవలం ఊహించవచ్చును (42:21), కానీ అప్పటికే ఆలస్యం అయ్యింది. వారు తమ సవతి-సోదరునికి ఇవ్వబడిన ప్రత్యేకతను మరియు బ్రహ్మాండమైన ఆడంబరముతో కూడిన తన కలలను భరించలేరు. బిడారు వర్తకులు ఈ కుటుంబ విషాదమును బట్టి కదిలింపబడలేదు. వారు తమ కొనుగోలును ముగించుకొని యోసేపును వారితో **ఐగుప్తుకు** తీసుకువెళ్లెను.

## సహోదరులు యాకోబును మోసం చేయుట (37:29-36)

**29రూబేను ఆ గుంటకు తిరిగివచ్చినప్పుడు యోసేపు గుంటలో లేకపోగా అతడు తన బట్టలు చింపుకొని 30తన సహోదరుల యొద్దకు తిరిగివెళ్లి-చిన్నవాడు లేడే; అయ్యో నేనెక్కడికి పోదుననగా 31వారు యోసేపు అంగీని తీసికొని, ఒక మేకపిల్లను చంపి, దాని రక్తములో ఆ అంగీ ముంచి 32ఆ విచిత్రమైన నిలువు టంగీని పంపగా వారు తండ్రియొద్దకు దానిని తెచ్చి-ఇది మాకు దొరికెను, ఇది నీ కుమారుని అంగీ అవునో కాదో గురుతుపట్టుమని చెప్పిరి 33అతడు దానిని గురుతుపట్టి-ఈ అంగీ నా కుమారునిదే; దుష్టమృగము వానిని తినివేసెను; యోసేపు నిశ్చయముగా చీల్చబడెననెను. 34యాకోబు తన బట్టలు చింపుకొని తన నడుమున గోనెపట్ట కట్టుకొని అనేక దినములు తన కుమారుని నిమిత్తము అంగలార్చుచుండగా 35అతని కుమారులందరును అతని కుమార్తెలందరును అతనిని ఓదార్చుటకు యత్నము చేసిరి; అయితే అతడు ఓదార్పు పొందనొల్లక-నేను అంగలార్చుచు**

**మృతుల లోకమునకు నా కుమారుని యొద్దకు వెళ్లెదనని చెప్పి అతని తండ్రి అతని కోసము ఏడ్చెను. [36]మిద్యానీయులు ఐగుప్తునకు అతని తీసికొనిపోయి, ఫరోయొక్క ఉద్యోగస్థుడును రాజసంరక్షక సేనాధిపతియునైన పోతీఫరునకు అతనిని అమ్మివేసిరి.**

**వచనము 29.** తన సోదరులు యోసేపును మిద్యానీయులకు, లేదా ఇష్మాయేలీయులకు అమ్మివేసినప్పుడు **రూబేను** అక్కడ లేడు; అపరిచితుల గుంపు అటు వెళ్లేడప్పుడు అతను గొర్రెలను కాస్తూ ఉండవచ్చు. వ్యాపారకుల సమూహము వెళ్లిపోయిన తరువాత, అతను తన సోదరుడను కనుగొని విడిచిపెట్టాలనుకొని **గుంటకు తిరిగివచ్చెను** (37:22); కానీ, **యోసేపు గుంటలో లేకపోయెను.** కలవరపడి వేదనతో నిండినవాడై, **అతడు తన బట్టలు చింపుకొనెను.** **ఒక ప్రాణ స్నేహితుడు లేదా ఒక కుటుంబ సభ్యుడు యొక్క మరణము గురించి లేదా గొప్ప విపత్తు గురించి విన్నప్పుడు ఇది ఒక ఆచార వ్యక్తీకరణము** (లేవీయకాండము 10:6; 1 సమూయేలు 4:12; 2 సమూయేలు 1:2, 11; 3:31; 13:31; యోబు 1:20).

**వచనము 30.** అప్పుడు రూబేను **తన సహోదరుల యొద్దకు తిరిగివచ్చెను** మరియు **చిన్నవాడు లేడని** ఉత్తరమిచ్చెను. "చిన్నవాడు" (יֶלֶד, *yeled*) **అను** పదమునకు ఉత్తమ అనువాదము "పిల్లవాడు" (NKJV). ఎందుకంటే, యోసేపు ఆ సమయానికి పదిహేడు యేండ్ల వయస్సు గలవాడు.[19] సాధారణ పరిస్థితిలో యోసేపు తన పట్ల శ్రద్ధ వహించుకొనుటకు అతడు వయస్సు గలవాడు అయినప్పటికీ, రూబేను తన తమ్ముడి శ్రేయస్సును కాపాడకుండా విఫలం అయినందున నిందించబడతాడని రూబేనుకు తెలుసు. అందుచేత, **అయ్యో నేనెక్కడికి పోదును?** అతను అడిగెను. మరో మాటలో, తనకు ఇష్టమైన కుమారుని తీసుకురాకుండా నేను ఇంటికి వెళ్లి నా తండ్రిని ఏ విధంగా ఎదుర్కోవాలి?" అని ఆశ్చర్యపడ్డాడు.

**వచనము 31, 32.** సోదరులు తమ తండ్రికి నమ్మశక్యంగా ఉండే ఒక దృష్టాంతాన్ని కనిపెట్టారు. మొదట, **వారు యోసేపు అంగీని తీసికొని, ఒక మేకపిల్లను చంపి,** మరియు జంతువు **రక్తములో** అత్యంత ఖరీదైన **ఆ అంగీ ముంచెను.** అప్పుడు వారు అది మాకు **దొరికెనని** చెప్పి ముభావంగా **తండ్రియొద్దకు దానిని తెచ్చెను.** అంగీ వారి తమ్ముడిది అని చెప్పడానికి బదులు, యాకోబు కుమారులు **ఇది నీ కుమారుని అంగీ అవునో కాదో గురుతుపట్టుమని చెప్పిరి.** ఈ వాక్యము వారి యొక్క ఏహ్య భావమును మరియు అసూయను తెలియజేస్తుంది (లూకా 15:30).

ఈ సంఘటనలో విషాద సమాంతరం చూడవచ్చు. చాల సంవత్సరాల క్రితం, యాకోబు మరియు అతని తల్లి ముసలి తండ్రిని మోసం చేయుటకు రెండు వధించబడిన మేకలను ఉపయోగించెను: రిబ్కా మేక మాంసముతో రుచికరమైన

భోజనమును ఇస్సాకు కొరకు సిద్ధపరచెను మరియు యాకోబు చేతులపై మరియు మెడపై వాటి చర్మమును కప్పెను తద్వారా అతను వాటిని రోమములుగా భావిస్తాడు (27:9, 16). ఇంకా, ముద్దుల కుమారుడైన ఏశావు వలె ఉత్తమ దుస్తులను వేసుకొని యాకోబు ఇస్సాకును మోసపరచెను (27:15, 27). ఇప్పుడు మేక రక్తమును మరియు తన ముద్దుల కుమారుడైన యోసేపు వస్త్రమును ఉపయోగించి వృద్ధుడైన పితరుని తన పెద్ద కుమారులు మోసం చేసెను (37:3 చూడండి).

**వచనములు 33, 34.** రక్తపు మరకలైన వాటిని **యాకోబు** పరిశోధించినప్పుడు, **అతడు ఈ అంగీ నా కుమారునిదే; దుష్టమృగము వానిని తినివేసెను; యోసేపు నిశ్చయముగా చీల్చబడెననెను!** అని చెప్పెను. యోసేపు చనిపోయాడని యాకోబు నిర్ణయించుకొనెను, మరియు చనిపోయిన తన కుమారుని కొరకైన తన అంగలార్పుకు చిహ్నంగా **తన బట్టలు చింపుకొనెను** (37:29). అదనంగా, అతను **గోనెపట్ట కట్టుకొనెను,** ఇది మేక లేదా ఒంటె రోమములతో చేయబడి వారి మానసిక బాధకు సరితూగునట్లు తమపై శారీరక అసౌకర్యమును కలిగించుటకు అంగలార్చువారి **నడుముకు** కట్టుకొనే ఒక మురిగి గుడ్డ. (2 రాజులు 6:30; 19:1; నెహెమ్యా 9:1; ఎస్తేరు 4:1; యెషయా 37:1; యిర్మీయా 4:8; 6:26). ఈ పద్ధతిలో, యాకోబు **అనేక దినములు తన కుమారుని నిమిత్తము అంగలార్చెను.**

**వచనము 35. అతని కుమారులందరును అతని కుమార్తెలందరును అతనిని ఓదార్చుటకు యత్నము చేసినప్పటికీ,** యాకోబు **అయితే ఓదార్పు పొందనొల్లకపోయెను.** యాకోబు యొక్క ఏకైక కుమార్తెయైన దీనా గురించి వాక్యములో చెప్పబడెను గనుక ఈ సూచన బహుశా తన కోడండ్రను కూడా కలిగియుండవచ్చు. రూతు 1:11, 13లో రూతు మరియు ఓర్పా తన కోడళ్లు అయినప్పటికీ తన "కుమార్తెలుగా" పిలచెను.

పితరుడు యేడ్పు పొడిగించడం మరియు ఓదార్పును తిరస్కరించడం సోదరులు ముందుగా ఊహించలేదు. వారు యోసేపును అంతమొందించారు కానీ అతనిపై తమ తండ్రికున్న ప్రేమను అంతమొందించ లేకపోయిరి. యాకోబు మనస్సు యొక్క స్థితి మిగతా కుంటుంబస్తుల పట్ల తీవ్రమైన శ్రద్ధ కలిగించేదిగా చేసింది; కానీ తన కుమారుల యొక్క నటనతో కూడిన ఆదరణ కపటమైనది. యోసేపు ముద్దుల కుమారుడుగా ఉండుటను ద్వేషించి వారు తమ తండ్రి పై ఈ భావోద్వేగ బాధను తెచ్చారు.

చివరగా, వారి మనవులకు యాకోబు స్పందించెను, కానీ కుటుంబానికి నిరీక్షణ కలిగించే మాటలుతో కాదు. బదులుగా, తన వ్యాఖ్యాలు నిరుత్సాహపరచే భవిష్యత్తు, భూలోక ఆనందమును కోల్పోయే మాటలను సూచించాయి: **నేను అంగలార్చుచు మృతుల లోకమునకు**[20] **నా కుమారుని యొద్దకు వెళ్లుదునని చెప్పెను.**

**వచనము 36.** యాకోబు యోసేపు కొరకు తరచుగా యేడ్చుచున్నప్పుడు, **మిద్యానీయులు ఐగుప్తునకు అతని తీసికొనిపోయి, ఫరోయొక్క ఉద్యోగస్థుడును రాజసంరక్షక సేనాధిపతియునైన పోతీఫరునకు** అతనిని అమ్మివేస్తున్నారు (39:1 పై వ్యాఖ్యానం చూడండి).

# అన్వయము

## కుటుంబ జీవితంలో అనేక సమస్యల యొక్క మూలం (అధ్యాయము 37)

యోసేపు ఐగుప్తీయులకు అమ్మివేయబడిన కథనము కుటుంబ కలహాలకు కారణమయ్యే వైఖరులకు మరియు చర్యలకు అనేక ఉదాహరణలను అందిస్తుంది. కుటుంబ సమస్యలకు గల కొన్ని మూలాలను పరిగణించి మరియు వాటిని ఎదుర్కొనేందుకు ఉత్తమమైన పనిని చేద్దాం.

*తెలివిలేని అభిమానం.* యాకోబు అభిమానం భేదమేర్పరచే ఒక పాప రూపము. ఇస్సాకుకు మరియు రిబ్కాకు చిన్న కుమారునిగా, యాకోబు తన తల్లికి ఇష్టమైనవానిగా పెరిగాడు కానీ తన తండ్రి మాత్రం ఏశావు పట్ల మొగ్గు చూపాడు. రిబ్కా యొక్క సహాయం మరియు ప్రోత్సాహం ద్వారా, ఇస్సాకు ఏశావుకు ఇవ్వవలసిన మరణ పడక దీవెనలను పొందుకొనుటకు యాకోబు తన తండ్రికి అబద్ధము చెప్పి మోసం చేసెను. ఈ ఇద్దరు సోదరులు విడిపోవడానికి మరియు యాకోబును చంపుటకు గల ఏశావు కోరికకు ఇది దారితీసింది. సోదరులు సమాధానపడడానికి ముందు ఇరవై యేండ్లు గడచినవి; అయినను, యాకోబు సంతులతలేని కుటుంబంలో తన అనుభవం నుండి ఏమీ నేర్చుకోలేదు. అతను తన సొంత కుటుంబంలో కూడా అదే విధమైన అనారోగ్యకరమైన వాతావరణాన్ని కొనసాగించెను, తద్వారా తన నలుగురు భార్యల మధ్య కలహాలకు మరియు అసూయకు దారితీసింది. రాహేలు కొరకు స్పష్టమైన ప్రాధాన్యతను చూపిస్తూ, లేయాకు భేదం కలిగించి ఆమె పట్ల ప్రేమలేని భావనను కలిగించాడు. ఇలాటి అసూయ మరియు ఆగ్రహం నలుగురు కుమారుల మధ్య కలిగింది- ముఖ్యంగా రాహేలు కుమారుడైన యోసేపు మరియు యాకోబు ఇతర ముగ్గురు భార్యల కుమారులకు.[21]

విధ్వంసక అభిమానం కుటుంబంలో ఏవిధంగా ఉన్నదో గమనించలేకపోవడానికి యాకోబు ఎంత మూర్ఖుడు. యోసేపుకు ప్రత్యేక బహుమతులు లేదా అధికారాలు ఇచ్చుటకంటే అతడు మంచిది తెలుసుకొనియుండాలి, కానీ ఆలోచనలు తరచూ భావోద్వేగాల ద్వారా దారిమళ్లించబడతాయి. యాకోబుకు యోసేపు పట్ల గల పక్షపాతపు మనస్సు హేతుబద్ధమైన నిర్ణయం కంటే హృదయమునకు సంబంధించినది (రాహేలు పట్ల ప్రేమ). యాకోబు యొక్క ఆలోచనలు యువకుల గృహ దర్శకత్వానికి

ఉత్తమమైన మార్గం కాదు, మరియు తోబుట్టువుల మధ్య పోటీని తగ్గించడానికి ఇతను ఏమీ చేయలేకపోయెను.

యోసేపు కొరకు యాకోబు స్వాభిమాన ఉదాహరణ తన సోదరుల నుండి ప్రతేకపరచే ప్రత్యేకమైన అంగీ ద్వారా కనిపిస్తుంది. పొలములో పనిచేస్తున్నప్పుడు కాపరి ధరించే అలంకరణ కాకుండా, అది సంపన్నులు ధరించే ఒక విధమైన వస్త్రము, అందుచేత తన అన్నలు తనను ద్వేషించారు (37:3, 4). యాకోబు భార్యలలో ఒకటైన బిల్హాతో లైంగిక సంబంధం కలిగిన తన జ్యేష్ఠ కుమారుడైన రూబేనుకు తన దీవెనలను ఇవ్వకుండా యోసేపుకు ఈ రెండంతల దీవెనలను ఇచ్చుటకు యాకోబు అనుకున్నాడని అంగీ ద్వారా తెలుస్తుంది (35:22). యాకోబు రెండవ మరియు మూడవ కుమారులైన షిమ్యోను మరియు లేవి షెకెములోని ప్రతి పురుషుని చంపినందున (34:25, 26) వారిద్దరిలో ఎవరికి కూడ జ్యేష్ఠత్వమును మరియు ఆశీర్వాదాలను ఇవ్వకూడదని తన తండ్రి అనుకొనియుండవచ్చు. మనసులో ఈ పరిస్థితులను బట్టి, బహుశా యాకోబు ఒకరోజు రెండంతల ఆశీర్వాదాలను యోసేపుకు ఇస్తాడని అన్నలు అనుమానించి యుండవచ్చు.[22] అటువంటి ఆలోచన ఖచ్చితంగా, వారి అసూయ మరియు అతని వైపునున్న శత్రుత్వం అనే నిప్పుకు నూనె కలిపెను.

*యౌవ్వన అహంకారం.* యోసేపు తన చర్యల్లో సరళంగా మరియు అమాయకంగా ఉండవచ్చు, కానీ వాక్యమునకు మరో అనువాదము ప్రకారం అతడు యౌవ్వన అహంకారంతో నిండినవాడు. ఈ ఆలోచన ప్రకారం, అతడు తన తండ్రికి ఇష్టమైనవాడుగా మరియు చాడీలకోరు అయ్యెను, తన అన్నల యొక్క "చెడుతనమును గూర్చిన సమాచారము" తెచ్చుచుండెను (37:2). తన అన్నల యొక్క కీర్తిని పాడుచేయుట చేత అతను తన సొంత ఆత్మగౌరవమును నిర్మించుకోడానికి ప్రయత్నించి ఉండవచ్చు.

"నాశనమునకు" మరియు "పడిపోవుటకు" ముందు "గర్వము" నడచును (సామెతలు 16:18). మనుష్యుల హృదయములోనుండు దురాలోచనలలో వీటిని చేర్చెను (మార్కు 7:21, 22; 1 యోహాను 2:16). గర్వాంధుడైన ఒక వ్యక్తి (గర్వం) "అపవాదికి కలిగిన శిక్షావిధికి లోబడతాడు" (1 తిమోతి 3:6). యోసేపు అంగీని అందుకున్నాడు మరియు ధరించుటకు గర్వించాడు. బహుశా ఈ ప్రత్యేక అంగీతో గర్వంగా తిరుగుటను ఆనందించాడు తద్వారా అతనిని చూసిన వారందరు ప్రత్యేకమైన వ్యక్తిగా మరియు తన తండ్రి యొక్క ముద్దుల కుమారుడుగా భావిస్తారు. కాపరి అన్నలు మందను మేపుచున్న చోట పొలములో కూడా అతను దానిని ధరించాడు. అరవై మైళ్ల ప్రయాణమైన షెకెము నుండి దోతాను వరకుగల దీర్ఘ ప్రయాణంలో కూడా దానిని ధరించే పేద నిర్ణయం తీసుకున్నాడు (37:14-17). సోదరులు దూరము నుండి అతనిని చూచినప్పుడు, అది వారికి గొప్ప మానసిక వేదనను కలిగించింది.

యోసేపు యొక్క గత చర్యలు తన సోదరులను చాలా దూరం త్రోసివేసినవి.

తన కలలను ప్రకటించడంలో, అతను ఏ ఆలోచన తనకొరకు ఉంచుకోలేదు. అతను తన అన్నలను బాధపెడుతూ ఆనందిస్తూ ఉండవచ్చు. అతని కలలు స్పష్టంగా ఒక సాధారణ సందేశం కలిగియుండవచ్చు: అతను వారి చిన్న తమ్ముడు అయినప్పటికీ, అతడు వారికి ఘనమైన వాడు; మరియు ఒకరోజు వారు అతని ముందు తమను అవమానించ కోరుకుంటున్నారు. మొదటి స్వప్నములో, యోసేపు మరియు అతని అన్నలు చేనిలో పనలు కట్టుచున్నారు, మరియు యోసేపు "పన లేచి" మరియు "నిటారుగా నిలుచుండగా" తన అన్నల పనలు "తనను చుట్టకొని తనకు సాష్టాంగపడెను" (37:7). ఇది, వాస్తవంగా, వారి రాజు యెదుట లోబడిన వారికి తగిన రీతి మరియు ఈ ఆలోచన తన సోదరుల యొక్క కోపమును ఎర్రచేసి తనకు వ్యతిరేకంగా చేసింది. "నీవు నిశ్చయంగా మమ్మ నేలెదవా?" (37:8) అని వారు అడిగిరి.

అప్పుడు యోసేపుకు మరొక కల వచ్చెను, తన అన్నలను మరి ఎక్కువ యెర్ర చేసెను. "సూర్య చంద్రులును పదకొండు నక్షత్రములును అతనికి సాష్టాంగపడెనని" అతను చెప్పెను. ఈసారి అతడు "తన తండ్రికి కూడా సంబంధించి మాట్లాడాడు," అదేవిధంగా తండ్రి కూడ బాధపడి "నేను నీ తల్లియు నీ సహోదరులును నిశ్చయముగా వచ్చి నీకు సాష్టాంగపడుదుమా?" అని గద్దించెను (37:9, 10). బహుశా, తన సోదరుల పట్ల యోసేపు యొక్క దురహంకార వైఖరి అప్పటికే కుటుంబ పరిస్థితిని తీవ్రంగా చేసింది.

*అనియంత్రిత ద్వేషం.* యోసేపు పట్ల సోదరులు దయను చూపలేదు. అతడు తన తండ్రి ముద్దుల కుమారుడు గనుక వారు కోపిష్టులు మరియు అసూయపరులయ్యారు. యేసు ప్రకారం, అలాటి వైఖరి పాప హృదయంలో నుండి వస్తుంది (మార్కు 7:21, 22). పౌలు వాటిని "శరీర కార్యాలు"గా చెప్పాడు (గలతీయులకు 5:19-21). కాలక్రమేణా, ఈ పాపాలు ద్వేషాలుగా మారతాయి ఇవి హింసగా మారటానికి ఒక అవకాశం మాత్రం అవసరం. సహోదరులు ఇంటికి దూరంగా దోతాను సమీపంలో ఉన్నప్పుడు మరియు యోసేపు సమీపించడం చూసి, అతనిని చంపాలని ప్రణాళిక కలిగి ఉన్నారు. వారు ధిక్కరించే పదాలతో "కలలు కనువాడు వచ్చుచున్నాడు" అని ఒకరికొకరు చెప్పుకున్నారు (37:19). సోదరులు "వీనిని చంపి" మరియు ఒక గుంటలో "పారవేసి" మరియు "దుష్టమృగము వీని తినివేసెనని" తండ్రితో చెప్పుదము అని తన సోదరులు నిర్ణయించుకున్నారు. వారు ఎగతాళిగా "వీని కలలేమగునో చూతము రండని!" అని చెప్పారు (37:20).

తొమ్మండుగురు అన్నలు యోసేపును చంపుదామనుకున్నప్పటికీ, పెద్దవాడైన రూబేను మాత్రం వారి ప్రణాళికతో ఏకీభవించలేదు ఎందుకంటే యాకోబుకి అతడు బాధ్యుడని అతనికి తెలుసు. అందుచేత, తన తోబుట్టువులు తమ్ముడు రక్తమును చిందించడానికి వీలులేదు, కానీ అతనిని ఒక పొడి గుంటలో సజీవంగా త్రోసేయాలని వాదించాడు. రూబేను తరువాత తిరిగివచ్చి యోసేపును

కాపాడి మరియు ఇంటికి క్షేమంగా తీసుకువెళదాం అనుకున్నాడు. యోసేపు ఒకవేళ ఇంటికి తిరిగివచ్చి తన అన్నలు తనను చంపుదామనుకున్న విషయం తండ్రికి చెప్పినట్లయితే, దాని పరిణామాలు బహుశా కుటుంబాన్ని నాశనం చేస్తుంది. యోసేపు ఐగుప్తుకు వెళ్లేవాడే కాదు, మరియు యాకోబు మరియు అతని కుటుంబం అక్కడకు వెళ్లే కారణం ఉండేది కాదు. అప్పుడు, నాలుగు వందల సంవత్సరాల తరువాత, మోషే బానిస బ్రతుకు నుండి విడిపించడానికి ఐగుప్తులో ఇశ్రాయేలీయులు ఉండేవారు కాదు. తన సంకల్పం చొప్పున పిలువబడినవారికి మరియు ప్రపంచమంతటికి మేలుకలుగుటకై మంచిని మరియు చెడుని ఉపయోగించువాడైన మన దేవుని యొక్క మేలులు గురించి మనం ఆశ్చర్యపడడం మాత్రమే (రోమా 8:28).

సోదరులు రూబేను ప్రణాళికను గైకొని అతనిని గుంటలో పారవేసిరి. అప్పుడు, విడిపించమనే తమ తమ్ముడి యొక్క విన్నపమును వారు పట్టించుకోలేదు, “వారు కూర్చుండి” మరియు “భోజనము” చేసిరి (37:24, 25). యేండ్ల సంవత్సరాల తరువాత ఐగుప్తులో, ఈ చర్యలు వారి మనస్సుకు ఇబ్బంది కలిగించి మరియు క్షమాభిక్ష కొరకు వేడుకొనిన యోసేపును విస్మరించిన పాపమును ఒప్పుకునే విధంగా చేసింది; అయితే, దోతాను సమీపంలోనున్న సమయంలో, వారి తమ్ముడును విడిపించుకోవాలనే ఆతురతతో ఉన్నారు. వారి చర్యలు ద్వేషమైన పాపం యొక్క భయంకరమైన స్వభావమును ప్రదర్శిస్తుంది: అది అబద్ధమును, కపటమును, మరియు “కలహామును రేపుతుంది, కానీ ప్రేమ దోషములన్నిటిని కప్పుతుంది” (సామెతలు 10:12). కొండపైన ప్రసంగంలో, యేసు కోపపడు వారిని, హృదయంలో ప్రారంభమయ్యే నరహత్యకు పాల్పడే ద్వేషం గురించి హెచ్చరించాడు (మత్తయి 5:21, 22). దీనికి బైబిల్ సంబంధమైన ఉదాహరణ హేబెలును కయీను హత్య చేయుట (4:5-8): “కయీను కోపగ్రస్తుడు మరియు అతని తమ్ముడ్ని చంపెను. ఏ కారణం చేత అతను వానిని చంపెను? ఎందుకంటే అతని క్రియలు చెడ్డవి, మరియు అతని సోదరుడివి మంచివి” (1 యోహాను 3:12).

కథకుని యొక్క కథనం ప్రకారం, ఐగుప్తుకు వెళ్తున్న వాణిజ్యకారుల సమూహముకు తన అన్నలు యోసేపును అమ్మినప్పుడు రూబేను అక్కడ లేదు. తన సానుభూతి యోసేపుతో ఉన్ననూ, కానీ అతని రక్షించలేకపోయెను. అతని తండ్రి భీభత్సమౌతాడని మరియు అతనిని నిందిస్తాడని అతనికి తెలుసు; అందుచేత అతడు మరణించినంతగా దుఃఖముతో బట్టలు చింపుకొనెను. వాస్తవంగా, యోసేపు కొరకు తన యొద్ద ఉత్తమ గమ్యమును కలిగియున్న దేవుని యొక్క సహాయకరమైన కార్యము లేకపోతే, ఐగుప్తులో సజీవ మరణ పరిస్థితిలోనికి యోసేపును సోదరులు అమ్మివేసారు.

*కపట మోసం.* అప్పుడు సోదరులు తమ క్రియను కప్పుకొనుటకు కపటోపాయమును కలిగియున్నారు. వారు మేకపోతును చంపి దానిని రక్తములో

యోసేపు అంగీని ముంచిరి. వారు మందతో ఇంటికి తిరిగి వచ్చినప్పుడు, తన తండ్రికి రక్తముతో నిండిన ఆ అంగీని చూపించిరి. అడవిమృగము చేత యోసేపు ముక్కలు చేయబడ్డాడని యాకోబు నమ్మి విరిగిన మనస్సు గలవాడాయెను. యాకోబు విత్తిన దానిని కోస్తున్నాడు (గలతీ. 6:7, 8). చాల కాలం క్రిందట, రెండు మేకపిల్లలను వధించి మరియు తన ముసలి తండ్రిని మోసపుచ్చుటకు వాటి చర్మమును తన మెడపై మరియు చేతులపై ఉపయోగించెను, మరియు ఇస్సాకు యొక్క మరణ పడక దీవెనలను పొందుకొనుటకు ఏశావు వస్త్రములు ధరించెను (27:9-16, 27-29). మేకపోతును వధించుట ద్వారా మరియు దాని రక్తమును యోసేపు వస్త్రములకు రాయుట ద్వార తన కుమారులు అతని అడుగుజాడలను అనుసరించెను. చనిపోయాడనుకున్న తన ముద్దుల కుమారుని విషయమై కన్నీరు కార్చుటకు వారి క్రియ కారణమైంది. తన కుటుంభస్తులు ఓదార్చిననూ తన యేడ్పు చాల కాలం ఉండెను. వాస్తవంగా, యోసేపు మరణించిన ఇరవై యేండ్ల తరువాత కూడా అతడు అతని విషయమై యేడ్చేను (42:36).

*ముగింపు.* యాకోబు ఆనందమును కోల్పోవుట మనం పాపం, శ్రమ మరియు మరణంతో నిండియున్న ప్రపంచంలో నివసిస్తుండగా విశ్వాసం యొక్క అవసరతను సూచిస్తుంది. మనం ఉద్యోగమును, ఆరోగ్యమును, ప్రేమించేవారిని కోల్పోయినప్పుడు భవిష్యత్తు నిరీక్షణలేనిదిగా కనిపిస్తుంది; అందుచేత మనము “వెలి చూపువలన కాక విశ్వాసమువలననే నడుచుకోవాలి” (2 కొరింథీయులకు 5:7). కొన్ని సార్లు మనలను ఆవరించిన చీకటి మేఘాల నుండి తల ఎత్తుకోడానికి విశ్వాసమే సహాయ పడుతుంది, తద్వారా మన జీవితంలో “అదివరకు చూడని” మరియు “అదృశ్యమైన” దేవుని ప్రణాళికలను ఊహించవచ్చు (హెబ్రీయులకు 11:1, 7). “సర్వశక్తుడు”గా విశదపరచుకున్న బేతేలు దేవుడు తనను విడువలెదని యాకోబు నేర్చుకోవాలి (35:11). యోసేపు యొక్క కలలను నెరవేర్చడానికి ఇంకనూ విశ్వాసంతో ఈ ప్రపంచంలో పనిచేస్తున్నాడు (37:5-11). ఆ కలలు అనూహ్యమైన మార్గంలో “భూమి యొక్క వంశములన్నిటికీ” దీవెన తెస్తాయి (28:14).

---

సూచనలు

[1]See Kenneth A. Kitchen, “Joseph,” in *The International Standard Bible Encyclopedia*, rev. ed., ed. Geoffrey W. Bromiley (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1982), 2:1128. [2]సంఖ్యాకాండము 13:32; 14:36లో *Dibbah* అనేది *ra‘* **అనే** విశేషణం లేకుండా కనిపిస్తుంది. [3]Francis Brown, S. R. Driver, and Charles A. Briggs, *A Hebrew and English Lexicon of the Old Testament* (Oxford: Clarendon Press, 1962), 179. [4]బెని హసన్ సమాధి చిత్రపు పని (క్రీ.శ. పంతొమ్మిదవ శతాబ్దం నుండి) ఐగుప్తుకు వెళ్తున్న సెమిటిక్ ప్రజల గుంపు

యొక్క చిత్రపటం వేసింది మరియు వారు దానిలో బారైన రంగురంగుల వస్త్రాలను ధరించారు; అయితే, స్త్రీ మరియు పురుషుల వస్త్రాలు రెండు కూడా చేతులులేని చొక్కాయిలు. శరీరంలో మొండెము పూర్తిగా నగ్నంగా ఉన్న పురుష బానిసలకు ఈ వస్త్రధారణ వర్తించదు. వాస్తవానికి, ఐగుప్తులోని లాటి వేడి వాతావరణంలో ప్రయాణించేటప్పుడు ఈ గుంపు ధరించింది వేసవి కాలంలో వేసుకొనే వస్త్రాలు కావచ్చు. ఇది కొన్నిసార్లు ఇశ్రాయేలు కేంద్రీయ కొండ దేశంలో (ప్రాచీన కనాను) మంచుకురిసేది గనుక సందేహం లేకుండా ప్రజలు చలి కాలంలో బారు చేతులు గల వస్త్రములను ధరించేవారు. (James B. Pritchard, *The Ancient Near East in Pictures: Relating to the Old Testament*, 2d ed. [Princeton, N.J.: Princeton University Press, 1969], 2–3 [no. 3].) [5]John H. Walton, Victor H. Matthews, and Mark W. Chavalas, *The IVP Bible Background Commentary: Old Testament* (Downers Grove, Ill.: Inter-Varsity Press, 2000), 69. [6]*Targum Neofiti 1: Genesis*, trans. M. McNamara, The Aramaic Bible, vol. 1A (Collegeville, Minn.: Liturgical Press, 1992); and *Targum of Pseudo-Jonathan*, trans. Michael Maher (Collegeville, Minn.: Liturgical Press, 1992). [7]William G. Dever, "Dothan," in *The Anchor Bible Dictionary*, ed. David Noel Freedman (New York: Doubleday, 1992), 2:226–27; and Joseph P. Free, "Dothan," in *The International Standard Bible Encyclopedia*, rev. ed., ed. Geoffrey W. Bromiley (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1979), 1:985–86. [8]John T. Willis, *Genesis*, The Living Word Commentary (Austin, Tex.: Sweet Publishing Co., 1979), 387 లో గల చర్చను చూడండి. [9]מִדְבָּר (*midbar*) హెబ్రీ పదము యొక్క మంచి అనువాదం దోతాను యొక్క భౌగోళిక సందర్భంలో "పచ్చికభూమి". (Ludwig Koehler and Walter Baumgartner, *The Hebrew and Aramaic Lexicon of the Old Testament*, study ed., trans. and ed. M. E. J. Richardson [Boston: Brill, 2001], 1:546–47 చూడండి). [10]యెరూషలేములో నీరు లేని గోతిలో యిర్మీయాను కూడ త్రోసివేసారు మరియు బురదలో దిగబడిపోయెను; కానీ ఇథియోపియా నపుంసకుడు కల్పించుకొని తనను రక్షించెను (యిర్మీయా 38:1-13).

[11]Richard N. Jones, "Balm," in *The Anchor Bible Dictionary*, 1:573–74. [12]బెత్ షేయన్ యొద్ద యొర్దాను నది దాటి పశ్చిమ యెఫ్రేయేలుకు ప్రయాణమైనప్పుడు, యాత్రికులు మెగిద్దో వైపుకు లేదా నైరుతిగా దోతాను వైపు వారి ప్రయాణమును కొనసాగిస్తారు. ఏ దారైనా ఐగుప్తుకు వెళ్లే తీర రహదారికి సంబంధం ఉంటుంది. See Yohanan Aharoni and Michael Avi-Yonah, *The Macmillan Bible Atlas*, 3d ed. (New York: Macmillan Publishing Co., 1993), 17 (map 10). [13]Victor P. Hamilton, *The Book of Genesis: Chapters 18—50*, The New International Commentary on the Old Testament (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1995), 423. [14]Gordon J. Wenham, *Genesis 16—50*, Word Biblical Commentary, vol. 2 (Dallas: Word Books, 1994), 354–55. [15]Bruce K. Waltke, *Genesis: A Commentary* (Grand Rapids, Mich.: Zondervan Publishers, 2001), 503. [16]Brown, Driver, and Briggs, 130. [17]అపహరణం అనునది మోషే ధర్మశాస్త్రంలో ప్రధానమైన నేరం (నిర్గమకాండము 21:16; ద్వితీయోపదేశకాండము 24:7). పితరుల కాలంలో బబులోనులో కూడా అంతే. (*The Code of Hammurabi* 14.) [18]K. A. Kitchen, *On the Reliability of the Old Testament* (Grand Rapids, Mich.:

Wm. B. Eerdmans Publishing Co., 2003), 344. [19]*yeled* అను పదము ఇష్మాయేలును కూడా పిల్లవాడుగా సూచిస్తుంది (21:14), ఈ సందర్భంలో అతడు యోసేపు వయస్సు గలవాడైయున్నప్పుడు. [20]"షియోలు" (שְׁאוֹל, *Sh^e'ol*) అనేది "చనిపోయిన వారి యొక్క నివాస స్థలం"కు హెబ్రీ పేరు (42:38; 44:29, 31; 1 రాజులు 2:6, 9).

[21]బెన్యామీనుకు జన్మనిస్తూ రాహేలు మరణించింది, మరియు యోసేపు పదిహేడేండ్ల వయస్సులో అతను యువకుడు. పదిమంది సోదరులు అతనిని యువకుడుగా ఆగ్రహపడ్డారో మనకు తెలీదు. వారు యోసేపు పట్ల వైర భావం కలిగియున్నారని కనిపిస్తుంది. [22]ఐగుప్తులో మరణ సమీపంలో ఉన్నంతవరకు యాకోబు దీనిని గురించి చెప్పలేదు మరియు యోసేపు ఫరో యొక్క రెండవ-అధిపతి (48:21, 22; 49:22-26; 1 దినవృత్తాంతములు 5:1, 2).